అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు

■ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌అర్బన్, నవంబర్ 24 : మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మహమ్మద్‌పల్లి తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు వెంకట్ మోహన్, నారాయణ, మోతిలాల్, గోపాల్‌తో సహా 20 మంది, మహబూబ్‌నగర్ రూరల్ మండలం మాచన్‌పల్లికి చెందిన యాదవ యూత్ సభ్యులు రఘు, అంజీ, మహేశ్‌తో సహా 50 మంది, మహబూబ్‌నగర్ రూరల్ మండలం జైనల్లీపూర్‌కు చెందిన బీజేపీ పార్టీ గ్రామాధ్యక్షుడు నర్సింహులు, గాయత్రి, లక్ష్మమ్మ, సుజాత, విశ్వనాథ్ సహా 20 మంది మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి గులాబీ కడువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మోతీలాల్, రవి నాయక్, శరత్, వెంకట్, రాములు, వెంకట్రాములు పాల్గొన్నారు.

మంత్రి దంపతుల ప్రచారం

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 24 : జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్ట మసీదు వద్ద శుక్రవారం జుమా నమాజు అనంతరం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద, హోం మంత్రి మహమూద్ అలీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో మహబూబ్‌నగర్‌లో జరిగిన అభివృద్ధిని ముస్లిం మైనార్టీలకు వివరించారు. మరోసారి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద ముస్లింలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మసిఉల్లా, కౌన్సిలర్ షబ్బీర్, నాయకులు నటరాజ్, వినయ్, అహ్మదుద్దీన్, ముజాంమిల్, ఖైసర్, జహంగీర్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శారద

యువకుడికి మంత్రి అభినందనలు

మహబూబ్‌నగర్, నవంబర్ 24 : జిల్లా కేంద్రానికి చెందిన యువకుడు సాయి రాఘవ కెనడాలోని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో ఈనెల 30వ తేదీన జరుగనున్న తెలంగాణ అంసెబ్లీ ఎన్నికల్లో భాగంగా తన ఓటు హక్కును మహబూబ్‌నగర్‌లో వినియోగించుకునేందుకుగానూ కెనాడా నుంచి జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని చూసి ఎంతో ఆశ్చర్యానికి గురైన యువకుడు ఇందుకు కారణమైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి తన మద్దతు తెలిపారు. స్థానికంగా ఇంటి వద్ద ఉండి కూడా కొంత మంది ఓటు వేసేందుకు ముందుకు రాని ఈ రోజుల్లో కెనడా నుంచి మహబూబ్‌నగర్‌లో తన ఓటు వినియోగించుకునేందుకు రావడం చాలా సంతోషకరమని మంత్రి యువకుడు సాయి రాఘవను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

సాయిరాఘవను అభినందిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మద్దతు తెలుపుతున్న నాయకులు

మంత్రి శ్రీనన్నకు మద్దతుగా నిలుస్తాం..

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 21 : బీసీ జేఏసీ నాయకుల, తెలంగాణ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్, కార్మిక ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో అన్ని కుల సంఘాలకు హైదరాబాద్‌లో ఎంతో విలువైన భూములను కేటాయించి ఆత్మగౌరవ భవనాలు నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు దక్కుతుందన్నారు. కరువు వలసలతో తీవ్రంగా ఇబ్బందులు పడిన మహబూబ్‌నగర్ రూపురేఖలను పదేండ్లలో మార్చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మూడోసారి విజయం సాధించేందుకు బీసీలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మంత్రి గెలుపు కోసం ప్రతి బీసీ నాయకుడు గడపగడపకు తిరిగి ప్రచారం చేయాలని బీసీ సంఘాల నాయకులు కోరారు. మంత్రికి అండగా నిలిచి లక్ష మెజార్టీ సాధిస్తామని, కారుగుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్నూర్ సంఘం అధ్యక్షుడు జైపాల్‌యాదవ్, ఆయా సంఘాల నాయకులు చందుయాదవ్, సత్యంయాదవ్, పురుషోత్తం, మల్లేశ్, బుచ్చన్న, సత్యం, మహేందర్, ఆంజనేయులు, సిద్దేశ్వర్, శేఖర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉద్యమ గొంతుకను గెలిపిదాం..

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 24 : బడుగు బలహీన వర్గాల ఉద్యమ గొంతుక మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జూజుల శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఎర్ర సత్యం చౌరస్తా సమీపంలోని కృష్ణమోహన్ నివాసంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఏకగ్రీవంగా మద్దతునిస్తుందని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌ను పదేళ్లలో మార్చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మరోసారి విజయం సాధిస్తే పేద ప్రజలందరికీ అండగా నిలబడతారని జూజుల పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ శ్రీనివాస్‌గౌడ్ విజయానికి సహకరించాలని కోరారు.

గండీడ్ పీఏసీసీఎస్ చైర్మన్‌గా లక్ష్మీనారాయణ

గండీడ్, నవంబర్ 24 : గండీడ్ పీఏసీసీఎస్‌గా వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణకు చైర్మన్‌గా పదవి బాధ్యతలు అప్పగించారు. గతంలో పీఏసీసీఎస్ చైర్మన్‌గా ఉన్న కమతం శ్రీనివాస్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. కాగ శుక్రవారం రోజు డీసీసీబీ అధికారులు అవిశ్వాస తీర్మాన సమావేశం నిర్వహించగా 14 మంది డైరెక్టర్లకు గానూ 9 మంది డైరెక్టర్లు మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డికి వ్యతిరేకంగా చేతులు లేపి ఆయనను పదవి నుంచి తొలగించారు. కొత్త చైర్మన్‌గా వైస్‌చైర్మన్‌గా ఉన్న లక్ష్మీనారాయణను చైర్మన్‌గా పదవిబాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అశోక్‌గౌడ్, రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, కొప్పుల నర్సమ్మ, చంద్రయ్య, వెంకటయ్య, దాస్యనాయక్, సత్యనారాయణరెడ్డి, డీసీసీబీ అధికారులు ఉన్నారు.

పనులు పూర్తి చేయండి

మహబూబ్‌నగర్, నవంబర్ 24 : ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో పనుల పురోగతిని మరింత వేగంగా జరుగాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం పీయూలోని ఓట్ల లెక్కింపునకు సంబంధించిన జరుగుతున్న పనులను కలెక్టర్ పర్యవేక్షించారు.

ప్రశాంతంగా హోం ఓటింగ్

మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి అనీల్‌కుమార్

మహబూబ్‌నగర్, నవంబర్ 24 : మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో హోం ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి అనీల్‌కుమార్ తెలియజేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంతోపాటు హన్వాడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సీనియర్ సిటిజన్స్, ప్రత్యేక అవసరాలు గల వారి ఇంటికి చేరుకుని ఓటింగ్ వేయించుకున్నట్లు తెలియజేశారు. ఈ హోం ఓటింగ్ ప్రక్రియలో 7 బృందాలు పనిచేస్తున్నాయని, ఇప్పటి వరకు 120 తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

శనివారం కూడ హోం ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలియజేశారు.

గడప గడపకూ తిరుగుతూ ప్రచారం

పాలమూర్, నవంబర్ 24 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం రామచంద్రపురం, ఓబులాయపల్లి తండా, సుదురు తండా, మాచన్‌పల్లి, జమిస్తాపూర్, తెలుగు గూడెం గ్రామాల్లో శుక్రవారం గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ గడపగడపకూ తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఓటు వేయ్యాలని ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న రాజేశ్వర్‌గౌడ్

ఉత్సాహంగా క్రీడాపోటీలు

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 24 : ఉమ్మడి జిల్లా పాలిటెక్నిక్ కళాశాల స్పోర్ట్స్ మీట్ ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం డీఈవో రవీందర్, జిల్లా రవాణా అధికారి నరేశ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

హోరా హోరీగా..

మొదటి రోజు జరిగిన పోటీలు హోరాహోరీగా జరిగాయి. బాలుర విభాగంలో వాలీబాల్, కబడ్డీ జరిగాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో మహబూబ్‌నగర్ జట్లు విజేతగా నిలిచాయి. బాలికల విభాగంలో ఖోఖో మహబూబ్‌నగర్ కబడ్డీ పెబ్బేర్ జట్లు గెలిచాయి. బాలుర విభాగంలో కబడ్డీ, వాలీబాల్ స్విట్స్, ఖోఖో కేడీఆర్ వనపర్తి జట్లు రన్నర్‌గా నిలిచాయి. బాలికల విభాగంలో కబడ్డీ వడ్డేపల్లి, వాలీబాల్ మహబూబ్‌నగర్ ఖోఖో పెబ్బేర్ జట్లు రన్నర్‌గా నిలిచాయి.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు M. Srinivasulu S/o M. Anjaneyulu, age 35 years, Occ: Govt. Employee, R/o H.No.3-76, Thimmannapalli Village, Urkonda Mandal, Nagarkurnool Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential open plot No.10 admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No.58, 60 situated in Sai Tirumala Nagar Colony, at Kouramapalli Village Shivara, Narayanpet Mandal, Narayanpet Dist., Dist. which is bounded as under : **East:** Plot No.9, **West:** Plot No.11, **North:** 20 Ft Road, **South:** Plot No.3

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

SHRIRAM Finance — వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	AP22AQ-1382	JCB 3DX	2013

పై వాహనం తేదీ: 25-11-2023 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ ఆటోమాల్ యార్డ్, పటాన్‌చెరు

శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 | Ziauddin Mohd 9949237303

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

PLOT FOR SALE

★EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794